దేశం వెనుకబాటుకు కాంగ్రెస్సే కారణం

బీజేపీతో కలిసే ప్రసక్తే లేదు ■ టీఆర్ఎస్ కాంగ్రెస్‌లో విలీనం కావాల్సివస్తే రాజకీయాలనుంచి తప్పుకొనేవాడిని

సాగునీరు, విద్యుత్‌పైనే దృష్టిపెట్టాం ■ త్వరలో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిచేస్తాం ■ ది స్పిరిట్ ఆఫ్ హైదరాబాద్ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్

శనివారం బేగంపేట హోటల్ తాజ్ వివంతలో శనివారం నిర్వహించిన 'ది స్పిరిట్ ఆఫ్ హైదరాబాద్ విత్ కేటీఆర్' కార్యక్రమంలో మోడరేటర్ ప్రశ్నలకు సమాధానమిస్తున్న మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: దేశం వెనుకబాటుకు కాంగ్రెస్‌పార్టీయే కారణమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి కేటీఆర్ విమర్శించారు. దేశాన్ని ఇప్పటికీ ఎన్నో మౌలిక సమస్యలు పట్టిపీడిస్తుంటం కాంగ్రెస్ పాలనలోని లోటుపాట్లకు నిదర్శనమన్నారు. బేగంపేట హోటల్ తాజ్ వివంతలో శనివారం నిర్వహించిన 'ది స్పిరిట్ ఆఫ్ హైదరాబాద్ విత్ కేటీఆర్' కార్యక్రమానికి మంత్రి కేటీఆర్ హాజరై అక్కడికి విచ్చేసిన వారందరితో ఓటుహక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మోడరేటర్ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏండ్లు అయినప్పటికీ గ్రామాల్లో నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు లేకపోవడానికి కాంగ్రెస్‌పాలనే కారణమని విమర్శించారు. 2013లో టీఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేసిఉంటే తాను రాజకీయాల నుంచి వైదొలిగి.. అమెరికా వెళ్లిపోయేవాడినని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలుత సాగు, తాగు, విద్యుత్ రంగాలపై దృష్టి పెట్టామన్నారు. 2022 నాటికల్లా తెలంగాణ కోటి ఎకరాల మాగాణి కావాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. వ్యవసాయరంగంపై ఆధారపడి జీవిస్తున్న 65 శాతం మంది ప్రజల జీవనప్రమాణాలు పెంచేందుకే సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తున్నట్టు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు 90 శాతం పూర్తయ్యిందని.. మరికొన్ని నెలల్లో మొత్తం పూర్తిచేస్తామన్నారు. కాళేశ్వరం పూర్తయితే సమాజంలో ఎంతో మార్పు వస్తుందని మంత్రి వెల్లడించారు.

హైదరాబాద్‌లో బెస్ట్ కమాండ్ కంట్రోల్ సెంటర్

టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైన కొత్తలో ఎన్నో అపోహలు, అనుమానాలు సృష్టించగా, వాటన్నింటినీ పటాపంచలు చేశామని మంత్రి కేటీఆర్ చెప్పారు. గతంలో వినాయక చవితి వస్తే చాలు హైదరాబాద్‌లో రోజుల తరబడి కర్ఫ్యూ విధించేవారన్నారు. కానీ ఈ నాలుగున్నర ఏండ్లలో ఏనాడూ ఆ పరిస్థితి రాలేదని చెప్పారు. దేశంలోనే బెస్ట్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పామన్నారు. మహిళల రక్షణకు షీటీమ్స్, షీ షటిల్ సర్వీసెస్ ఏర్పాటుచేశామని తెలిపారు. రూ. 50వేల కోట్లతో నగరాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. బస్తీ దవాఖానాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నదని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను తామే నిర్మించామని కొంతమంది చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. హైదరాబాద్ మహానగరానికి 400 ఏండ్ల చరిత్ర ఉందని తెలిపారు.

పారిశ్రామిక అభివృద్ధికి కృషి

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నట్టు తెలిపిన కేటీఆర్.. రాష్ట్రంలో 6 మొబైల్ తయారీ కంపెనీలను స్థాపించామని పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల కోసం 400 ఎకరాల్లో ప్రత్యేక క్లస్టర్‌ను ఏర్పాటుచేశామన్నారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నప్పటికీ కేంద్రం సహకరించడం లేదని తెలిపారు.

బీజేపీ ఒక్క సీటు కూడా గెలువదు

బీజేపీ 119 సీట్లలో కనుక పోటీచేస్తే కనీసం 100 సీట్లలో డిపాజిట్‌కూడా రాదని.. ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని మంత్రి కేటీఆర్ జోస్యం చెప్పారు. బీజేపీకి తాము ప్రస్తుతం సహకరించడం లేదని.. భవిష్యత్తులో కలిసే అవకాశం లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఎంఐఎం స్థానాలు మినహా మిగిలిన అన్ని సీట్లలోనూ టీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందుతారని ధీమా వ్యక్తంచేశారు. అధికారంలోకి వస్తే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిలిపివేస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇవ్వడం దారుణమన్నారు. ప్రజల ఆరోగ్యం,

కేసీఆర్‌ను ఓడించడం ఎవరి తరంకాదు

- కూటమికి ప్రజామోదం లేదు
- కరంట్ అడిగితే రైతులను టీడీపీ కాల్చిచంపింది
- మాటలు మార్చడం కాంగ్రెస్‌కు వెన్నతోపెట్టిన విద్య
- ఆ రెండు పార్టీల కలయిక జుగుప్సాకరం
- మీడియా సమావేశంలో మంత్రి ఈటల రాజేందర్

శనివారం తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్. చిత్రంలో ఎమ్మెల్సీ శ్రీనివాసరెడ్డి, కరీంనగర్ జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ కూడా ఉన్నారు.

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కూటమికి ప్రజామోదం లేదని, ప్రజల్లోకి వెళ్తే వారి విషయం అర్థమవుతుందని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారం ఎమ్మెల్సీ శ్రీనివాసరెడ్డి, కరీంనగర్ జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌తో కలిసి మాట్లాడుతూ.. కేసీఆర్‌ను ఓడించడం ఎవరితరం కాదని చెప్పారు. కూటమి కోరలు పీకేందుకు మేధావులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, ఉద్యోగులు సమాయత్తమవుతున్నారన్నారు. కరంట్ అడిగితే చంద్రబాబు ప్రభుత్వం రైతులను కాల్చిచంపిందని, జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1.45 లక్షల కోట్లు ఖర్చుపెట్టి కూడా కనీసం లక్ష ఎకరాలకు కూడా నీరివ్వలేదని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు పార్టీలు మహాకూటమి పేరుతో ముందుకు రావడాన్ని చూసి ప్రజలు నవ్వుకొంటున్నారని చెప్పారు. చంద్రబాబువి విలువలు లేని రాజకీయాలని, అధికారంలో ఉన్నప్పుడు ఒకమాట, లేనప్పుడు ఇంకోమాట మాట్లాడటం కాంగ్రెస్‌కు వెన్నతోపెట్టిన విద్యని ఎద్దేవా చేశారు.

టీఆర్ఎస్‌పై దుష్ప్రచారం

ఎన్నికల ప్రచారంలో టీఆర్ఎస్ దూసుకుపోతుంటే సోషల్‌మీడియాతోపాటు కొన్ని పత్రికలు, చానళ్లు పనిగట్టుకొని దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని, తప్పుడు రాతలతో ప్రజల మనసు మార్చలేరని మంత్రి ఈటల పేర్కొన్నారు. ప్రజలు పూర్తిస్పష్టతతో ఉన్నారని, వందకుపైగా సీట్లతో టీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. 'టీఆర్ఎస్ పాలనను అన్ని వర్గాల ప్రజలు మెచ్చుకుంటున్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు బాగుచేసుకున్నం. అన్ని మండలాలకు డబుల్ బీటీరోడ్లు వేసుకున్నం. దేశంలో ఎక్కడా లేనివిధంగా వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చుకుంటున్నాం. శరవేగంగా నిర్మాణం జరుగుతున్న ప్రాజెక్టుగా కాళేశ్వరం కీర్తి పొందుతున్నది. కల్యాణలక్ష్మి ద్వారా రూ.1,00,116 ఇచ్చి పేదింటి ఆడపిల్లల వివాహాలు చేయిస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదే. రూ.1,000 ఉన్న పెన్షన్లను ఎన్నికల తర్వాత రూ.2,016కు, రూ.1,500 ఉన్న పెన్షన్లను రూ.3,016కు పెంచి ఇవ్వబోతున్నాం. బాలింతలకు కేసీఆర్ కిట్లు, ఆడపిల్ల పుడితే రూ.13 వేలు, మగపిల్లోడు పుడితే రూ.12 వేలు ఇస్తున్నాం. గొల్లకురుమలకు రూ.92 వేల విలువచేసే గొర్రెల యూనిట్లు ఇస్తున్నాం. రైతులకు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చేయడంతోపాటు ఎకరానికి రూ.8 వేల పెట్టుబడి ఇస్తున్నం. దీనిని రూ.10 వేలకు పెంచుతామని టీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టినం. రైతుబీమాతో అన్నదాతల కుటుంబాలకు అండగా నిలిచినం' అని మంత్రి ఈటల వివరించారు. ప్రభుత్వ పథకాలు ఇంటింటికీ చేరాయని, సీఎంగా కేసీఆర్ ఉంటేనే తెలంగాణ ప్రశాంతంగా ఉంటుందని

రాహుల్ రిమోట్.. బాబు బ్యాటరీ

- కూటమికి ఓటేస్తే.. మరణ శాసనం రాసుకున్నట్లే..
- వారికి అధికారమిచ్చి తోలుబొమ్మలాట చూద్దామా?
- అభివృద్ధిచేసిన కేసీఆర్ వైపు నడుద్దామా?
- మంత్రి కే తారకరామారావు
- టీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి జలగం ప్రసాదరావు

శనివారం తెలంగాణభవన్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన మాజీ మంత్రి జలగం ప్రసాదరావు. చిత్రంలో ఎంపీ పొంగులేటి, మంత్రి తుమ్మల, మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు తదితరులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: జరుగబోయేవి సాధారణ ఎన్నికలు కావని, తెలంగాణ రైతులు తమ తలరాతను తామే రాసుకొనే ఎన్నికలని, అయోమయానికి గురయితే దగాపడే ప్రమాదముందని మంత్రి కే తారకరామారావు అన్నారు. ఏకపక్ష తీర్పు రాకుంటే తెలంగాణ సమాజం విచ్ఛిన్నమై జీవన విధ్వంసం జరుగుతుందని హెచ్చరించారు. స్వయంపాలన, ఆత్మగౌరవం కోసం సాధించిన తెలంగాణలో రిమోట్ రాహుల్ దగ్గర, బ్యాటరీలు చంద్రబాబు వద్ద పెట్టి.. తోలుబొమ్మలాటను చూద్దామా లేక అభివృద్ధిచేసిన కేసీఆర్ వైపు నడుద్దామా ఆలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. శనివారం తెలంగాణభవన్‌లో మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మాజీ మంత్రి జలగం ప్రసాదరావు, మరోనేత జహీర్‌అలీ, పెద్దసంఖ్యలో కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, టీడీపీల పొత్తు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఢిల్లీ ఏపీభవన్‌లో చంద్రబాబు కాటేజ్ ముందు.. తెలంగాణ కాంగ్రెస్ అతిరథ మహారథులుగా చెప్పుకొనే జానారెడ్డిసహా మరో 15 మంది నేతలు క్యూకట్టడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను ఖరారు చేస్తున్నది చంద్రబాబేనని, ఇంతకంటే దిగజారుడు, దయనీయ పరిస్థితి మరొకటి ఉండబోదని విమర్శించారు. పొరపాటున అధికారంలోకి వస్తే భవిష్యత్‌లో అధికారాన్ని అడ్డంపెట్టుకొని చంద్రబాబు తెలంగాణ నీటివనరులను కొల్లగొడుతారని అన్నారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులు కట్టవద్దని చెప్పిన చంద్రబాబుకు, మిత్రులుగా చేరిన కాంగ్రెస్‌కు మద్దతిచ్చి మోసపోవద్దని సూచించారు. కేసీఆర్ మీద ఉన్న గుడ్డి వ్యతిరేకత, తెలంగాణ వనరులను దోచుకోవాలనే బాబు ఆరాటం, కూటమి పొత్తుకు ప్రామాణికమా అని ప్రశ్నించారు. ఖమ్మంలో పదికి పది సీట్లు గెలిచి చరిత్ర సృష్టిస్తామని చెప్పారు. ఖమ్మంలో అన్నిసీట్లలో టీఆర్ఎస్ జెండా ఎగురడం ఖాయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎలాంటి విభేదాలు లేకుండా గెలుపు కోసం సమిష్టిగా పనిచేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం మారితే తెలంగాణకు తీరని నష్టం జరుగుతుందని మాజీ మంత్రి జలగం ప్రసాదరావు అన్నారు. ఖమ్మంలో టీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు, టీఆర్ఎస్ అభ్యర్థి పిడమర్తి రవి, తాటి

టీఆర్ఎస్‌కు మద్దతుగా మజ్లిస్ ప్రచారం

- నేడు సంగారెడ్డిలో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ బహిరంగసభ

ప్రత్యేకప్రతినిధి, నమస్తే తెలంగాణ: టీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేపట్టేందుకు మజ్లిస్ సిద్ధమయ్యింది. సంగారెడ్డి నియోజకవర్గంలో ఆదివారం బహిరంగసభతో టీఆర్ఎస్‌కు మద్దతుగా ఎంఐఎం ప్రచారం ప్రారంభిస్తున్నది. ఈ బహిరంగసభలో ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రసంగించనున్నారు. తాము పోటీచేసే 10-14 స్థానాలు మినహాయించి మిగతా నియోజకవర్గాల్లో టీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేపట్టాలని ఎంఐఎం నిర్ణయించింది. టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి సాధ్యమని, కే చంద్రశేఖర్‌రావు మరోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని అసదుద్దీన్ ఒవైసీ మొదటినుంచీ స్పష్టంచేస్తున్నారు. ముస్లింల సంక్షేమానికి పాటుపడుతున్న ఏకైక పార్టీ టీఆర్ఎస్ అని, ఇదే నినాదంతో సంగారెడ్డి బహిరంగసభలో అక్కడి ముస్లిం ఓటర్లకు దిశానిర్దేశం చేయనున్నారు. సంగారెడ్డి నియోజవర్గంలో ముస్లిం ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్నందున అసదుద్దీన్ పాల్గొంటున్న సభ ప్రాధాన్యం సంతరించుకొంటున్నది.

ఎన్నికలవేళ అప్రమత్తంగా ఉండండి

- ఎన్నికల సెల్ సభ్యులకు ఎంపీ వినోద్‌కుమార్ సూచన

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాబోయే నెలరోజులు టీఆర్ఎస్ పార్టీకి చాలా కీలకమైనవని, ఎన్నికలసెల్ సభ్యులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ సూచించారు. ఎన్నికలసంఘం నిబంధనలపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకోవాలని తెలిపారు. శనివారం ఆయన హైదరాబాద్‌లో ఎన్నికలసెల్ సభ్యులతో సమావేశమయ్యారు. ప్రచారంలో అభ్యర్థులు బిజీగా ఉన్నందున వారి తరపున సమాచారాన్ని ఎన్నికల సంఘానికి చేరవేయాలని సూచించారు. ఎన్నికల సెల్ సభ్యులు పార్టీ, అభ్యర్థులు, ఎన్నికసంఘానికి సంధానకర్తలుగా వ్యవహరించాలని వినోద్‌కుమార్ సూచించారు. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయాలని సూచించారు.

రూ.34.66 లక్షలు పట్టివేత

- రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు

న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ: రాష్ట్రవ్యాప్తంగా శనివారం వివిధ ప్రాంతాల్లో పోలీసులు, ఎన్నికల అధికారులు జరిపిన తనిఖీల్లో రూ.34.66 లక్షలు దొరికాయి. హైదరాబాద్ బేగంబజార్‌లో వ్యాపారి గోపీకిషన్ బాలాజీ రామ్‌నాథన్ వద్ద రూ.10.03 లక్షలు, డబీర్‌పురలో ఎంఏ అలీమ్ అనే వ్యక్తి రూ.10లక్షల నగదును పట్టుకున్నారు. పెద్దపల్లి జిల్లా ఖమ్మంపల్లి– తాడిచర్ల రహదారిపై వాహనంలో తరలిస్తున్న రూ. 5 లక్షలు, జోగుళాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి శాంతినగర్‌లో కడపకు నుంచి రాయిచూర్‌కు లారీలో వెళ్తున్న షేక్ సలీం, షేక్ మహబూబ్, షేక్ హజ్మతుల్లా వద్ద రూ.4.50 లక్షల నగదు పట్టుబడింది.

శనివారం హైదరాబాద్ బేగంబజార్‌లో పోలీసులు పట్టుకొన్న రూ.10 లక్షల నగదు

మీకు ఓటుందా తెలుసుకోండి

మొదటిపేజీ తరువాయి...

మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో పేర్లను పరిశీలించుకునే అవకాశాన్ని ప్రజలకు కల్పిస్తున్నామని, దీనికోసం ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటలవరకు రాష్ట్రంలోని అన్ని పోలింగ్‌కేంద్రాల్లో బూత్‌లెవల్ అధికారులతోపాటు సిబ్బంది ఓటర్ల జాబితాతో అందుబాటులో ఉంటారని చెప్పారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లు అక్కడికి వెళ్లి జాబితాలో తమ పేరును పరిశీలించుకోవడంతోపాటు తప్పులేమైనా ఉంటే సవరణలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఓటర్ల జాబితాలో పేర్లు లేనివారు సంబంధిత దరఖాస్తు (ఫామ్-6ఎ) పూర్తిచేసి అక్కడి సిబ్బందికి అందజేస్తే వచ్చే ఎన్నికల్లో ఓటు లభిస్తుందని, ఈ దరఖాస్తులన్నీ అక్కడే అందుబాటులో ఉంటాయని రజత్‌కుమార్ వివరించారు. ఎన్నికల అధికారులు నిర్భయంగా, నిష్పక్షపాతంగా పనిచేయాలని, ఏమాత్రం తేడావచ్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేవారిపై కఠినచర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. ఈ నెల 25 నాటికి ఎన్నికల ఏర్పాట్లు పూర్తిచేయాలని, వికలాంగులు, వృద్ధులు ఓటుహక్కు వినియోగించుకునేందుకు వీలుగా రాష్ట్రంలోని అన్ని పోలింగ్‌స్టేషన్లలో వీల్‌చైర్లు అందుబాటులో ఉంచడంతోపాటు ర్యాంపులు, రెయిలింగ్‌లు ఏర్పాటుచేయాలని ఆదేశించారు.

శనివారం యాదాద్రి భువనగిరి జిల్లాలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రజత్‌కుమార్. చిత్రంలో కలెక్టర్ అనితారామచంద్రన్ కూడా ఉన్నారు

ఓటు ఆవశ్యకతపై ప్రచారం

మరోవైపు ఓటు ఆవశ్యకతను ప్రజలకు వివరించేందుకు ప్రచార కార్యక్రమాలను మొదలుపెట్టారు. రీజనల్ అవుట్‌రీచ్ బ్యూరో (సాంగ్ అండ్ డ్రామా డివిజన్), కేంద్ర ఎన్నికల సంఘం, జీహెచ్ఎంసీ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టి కళాకారులతో ప్రదర్శనలిప్పిస్తున్నాయి. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్కు ఎదుట 'ఓటు మన ఆయుధం' అనే వీధి నాటకాన్ని ప్రదర్శించారు. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటరు నమోదు కార్యక్రమం, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సౌకర్యాలు, నగరంలో ఓటింగ్ శాతం పెంచడం, వీవీప్యాట్ల పనితీరు తదితర అంశాలను ఈ నాటకంలో వివరించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ హిమబిందు, రీజనల్ అవుట్‌రీచ్ బ్యూరో ఏడీజీ టీవీకే రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ

మిర్యాలగూడలో కాంగ్రెస్ కుమ్ములాట

- జానారెడ్డిని నిలదీసిన నేతలు, కార్యకర్తలు
- డౌన్ డౌన్ నినాదాలు, ప్రచారరథం ఫ్లెక్సీలు చించివేత
- సమావేశం నిర్వహించకుండానే వెనుదిరిగిన జానారెడ్డి

ప్రచార వాహనం ఫ్లెక్సీ చింపేసిన దృశ్యం, మిర్యాలగూడలో కాంగ్రెస్ కార్యకర్తల అభిప్రాయసేకరణ సమావేశంలో జానారెడ్డికి వ్యతిరేకంగా బైఠాయించిన కార్యకర్తలు

మిర్యాలగూడ టౌన్:

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ కుమ్ములాటలు రచ్చకెక్కాయి. తమను వాడుకొని వదిలేస్తున్నారని మిర్యాలగూడ నుంచి టికెట్ ఆశిస్తున్న స్థానిక ఇద్దరు ఎస్టీ నాయకులు సీఎల్పీ నేత కే జానారెడ్డి ఎదుట ఆందోళనకు దిగారు. ఇంకెన్ని రోజులు ఊడిగం చేయమంటారంటూ నిలదీశారు. వేదిక వద్ద నిలిపివుంచిన ప్రచార రథం ఫ్లెక్సీలను చించివేశారు. శనివారం పట్టణంలో జరిగిన అభిప్రాయసేకరణ కార్యక్రమం కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళనతో రసాభాసగా ముగిసింది. తన మాటను పట్టించుకోకపోవడంతో సమావేశాన్ని పూర్తిచేయకుండానే జానారెడ్డి వెనుదిరిగి వెళ్లిపోయారు. మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచే అభ్యర్థి విషయమై కార్యకర్తల అభిప్రాయసేకరణ కార్యక్రమాన్ని నిర్వహించగా.. జానారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశాన్ని ప్రారంభించగానే 'అయ్యా జానారెడ్డి గారూ.. మీరు ఎవర్ని గెలిపించమంటే వారిని నెత్తిన ఎత్తుకొని అసెంబ్లీకి పంపాం. ఇంకెన్నిరోజులు మీకు ఊడిగం చేయాలి? పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న నాయకులకే టికెట్ ఇవ్వాలి' అని డిమాండ్ చేశారు. శంకర్‌నాయక్ టికెట్ అడిగితే స్కైలాబ్‌నాయక్ గొడవ చేస్తున్నాడని, స్కైలాబ్‌నాయక్ టికెట్ అడిగితే శంకర్‌నాయక్ గొడవకు దిగుతున్నాడని చెప్తూ టికెట్ ఇవ్వకుండా ఇంకెన్నాళ్లు మమ్మల్ని వాడుకొంటారని ప్రశ్నించారు. మా మనోభావాలను పట్టించుకోకుండా ఇష్టం వచ్చినట్టుగా టికెట్ ఇస్తే కాంగ్రెస్‌ను ఓడిస్తాం, అంతేకాదు మా తండాల్లోకి మిమ్మల్ని అడుగు కూడా పెట్టనీయమని హెచ్చరించారు. నిన్నమొన్న పార్టీలో చేరినవారికి టికెట్ ఇస్తామంటే ఊరుకునేది లేదని స్పష్టంచేశారు. వేదికపైకి పిలిచినా వెళ్లకుండా శంకర్‌నాయక్, స్కైలాబ్‌నాయక్ కార్యకర్తలతో కలిసి ఆందోళనకు దిగారు. జానారెడ్డి బుజ్జగించే ప్రయత్నం చేసినప్పటికీ కార్యకర్తలు వినలేదు. 'జానారెడ్డి డౌన్‌డౌన్.. స్థానికులకే టికెట్ ఇవ్వాలి..' అంటూ పెద్దఎత్తున నినాదాలు చేయడంతో జానారెడ్డి అసహనానికి గురయ్యారు. కార్యకర్తలపై చిర్రుబుర్రులాడుతూ.. 'ఇష్టం ఉంటే ఉండండి, లేకుంటే బయటికి వెళ్లండి. అంతేగానీ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడొద్దు' అని జానారెడ్డి వారించారు. వేదిక వద్ద నిలిపివుంచిన జానారెడ్డి ప్రచారరథం ఫ్లెక్సీలను కార్యకర్తలు చించివేసి తమ నిరసన తెలిపారు.

తొలి పోలింగ్ కేంద్రం మల్ని

- పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల
- యాకుత్‌పుర సెగ్మెంట్‌లో అత్యధికం
- భద్రాచలం నియోజకవర్గం అత్యల్పం
- రాష్ట్రంలో మొదటి సెగ్మెంట్ సిర్పూర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ పోలింగ్ కేంద్రాల జాబితాను విడుదలచేసింది. ఎప్పటి మాదిరిగానే మంచిర్యాల జిల్లా సిర్పూర్ తొలి నియోజకవర్గంగా, అదే సెగ్మెంట్‌లోని కాగజ్‌నగర్ మండలం మల్ని తొలి పోలింగ్‌కేంద్రంగా నమోదయింది. రెండో పోలింగ్‌కేంద్రంగా రేగులగూడ, మూడు, నాలుగు స్థానాల్లో కోసిని-1, కోసిని-2, ఐదోస్థానంలో చింతగూడ ఉన్నాయి. సిర్పూర్ నియోజకవర్గంలో మొత్తం 256 పోలింగ్ కేంద్రాలున్నాయి. రెండో నియోజకవర్గంగా చెన్నూర్ నిలిచింది. పోలింగ్‌కేంద్రాల జాబితాలో ఆఖరున నియోజకవర్గం భద్రాచలం కాగా, చివరి పోలింగ్ కేంద్రం కూడా భద్రాచలమే. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో రెండు మినహా అన్నింటా సగటున 210 నుంచి 280 వరకు పోలింగ్ కేంద్రాలున్నాయి. అత్యధికంగా హైదరాబాద్ పరిధిలోని యాకుత్‌పుర సెగ్మెంట్‌లో 313, చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో 299, కార్వాన్, జూబ్లీహిల్స్ సెగ్మెంట్లలో 296, ఖమ్మం నియోజకవర్గంలో 294 పోలింగ్ కేంద్రాలున్నాయి. రాష్ట్ర విభజన సందర్భంగా ఏపీలో ఏడు మండలాలు కలువడంతో పినపాక, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాల్లో పోలింగ్‌కేంద్రాలు తగ్గాయి. అతి తక్కువగా భద్రాచలంలో 160 కేంద్రాలుండగా, అశ్వారావుపేటలో 164, పినపాకలో 200 కేంద్రాలు ఉన్నాయి.

నగరాల్లో పోలింగ్ కేంద్రాల పెంపు

హైదరాబాద్ పరిధిలోని 24 నియోజకవర్గాలతోపాటు ఆయా ప్రధాన నగరాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఈసారి పోలింగ్ కేంద్రాల సంఖ్యను పెంచారు. ఓటేసేందుకు ఎక్కువ సమయం లైనులో నిలుచోకుండా త్వరగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికల కమిషన్ కేంద్రాలను ఏర్పాటుచేసింది. హైదరాబాద్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో ఒక్కో సెగ్మెంట్‌లో 250 నుంచి 300 వరకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసింది.

దేశ విచ్ఛిన్నానికి బీజేపీ యత్నం: ఉత్తమ్



అంబర్‌పేట: దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు బీజేపీ, ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. జమైతే ఉలేమా తెలంగాణ ఆధ్వర్యంలో శనివారం బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని జంజం మసీదు కార్యాలయంలో సంస్థ ప్రతినిధుల సమావేశంలో పాల్గొని వారి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. బీజేపీ, ఆరెస్సెస్ సంస్థలు దేశంలో లౌకికవాదం కనిపించకుండా చేస్తున్నాయన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆరెస్సెస్‌కు చెందిన వ్యక్తిని రాష్ట్రపతిగా చేసిన ఘనత బీజేపీకే దక్కుతుందని విమర్శించారు. దేశ స్వాతంత్ర్య సమరంలో జమైతే